తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం,15.07.2024 పేజీలు : 08
Follow :

# మండలంలో బీఆర్ఎస్ నాయకుడి హవా !

## కాసులిస్తే పథకాలు వచ్చేలా చేస్తాం



ముత్తారం (జనంసాక్షి):ముత్తారం మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ తాజా మాజీ ప్రజా ప్రతినిధి కుటుంబ సభ్యుడు పనులు లేదా (దళిత బందు)వచ్చేలా చేస్తానాని పని కాకుంటే తిరిగి చెల్లిస్తామని చెప్పుకుంటూ అమాయక ప్రజల నుంచి వేయిలలో డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తుంది.పనులు అవకపోవడంతో మా డబ్బులు మాకు కావాలని బాధితులు ఆ నాయకుడిని అడుగుతే మొకం చాటేస్తున్నాడని మండలంలో జోరుగానే ప్రచారం జరుగుతుంది.

# వెల్లివిరిసిన స్నేహబంధం

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని పాత మిత్రులు

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్లోని సైన్స్ వింగ్ కళాశాలలో తనతో పాటు చదివిన ఇంటర్ క్లాస్మేట్స్ ఆదివారం ఒక ప్రైవేట్ హోటల్లో కలిసి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ... ఇవాళ ఇంటర్ క్లాస్మేట్స్ అందర్నీ కలుసుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. మీ క్లాస్మేట్స్ అయిన నేను కేంద్ర మంత్రిగా సేవలందించే అవకాశం రావడం మీ అందరికీ ప్రేరణ ఆనందం కలిగించే విషయమని, విజయం అనేది ఇతరులకు సహాయం చేయడంలో సమాజానికి సేవ చేయడంలో ఉంటుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు . త్వరలో సైన్స్ వింగ్ ఇంటర్ క్లాస్మేట్స్ జరిపే ఆత్మీయ సమ్మేళనానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని రావలసిందిగా మిత్రులు ఆహ్వానించి నందున దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని సన్మానించిన తన ఇంటర్ క్లాస్మేట్స్ లో దాసరి రాజన్ బాబు, జాలి శ్రీనివాస్ రెడ్డి, గర్శకుర్తి నరసయ్య, నాగభూషణం, దాసిన శ్రీనివాస్ బాబు, బంధం మల్లారెడ్డి, వసంత రెడ్డి, సిరిసిల్ల వాసు, కార్పొరేటర్లు నాంపల్లి శ్రీనివాస్, గందె మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందే

- కులగణన ప్రారంభించి బీసీ రిజర్వేషన్లు పెంచిన
- తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- దేశవ్యాప్తంగా కులగణన బిజెపి ఎందుకు చేయదు
- జాజుల శ్రీనివాస్ గౌడ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 14 (జనంసాక్షి):బిసి డిక్లరేషన్ అమలు చేయాల్సిందేనని, కుల గణన ప్రారంభించి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, దేశవ్యాప్తంగా కుల గణన బిజెపి ఎందుకు చేయడం లేదని,బిజెపికి బీసీలు అంటే ఎందుకింత చిన్నచూపని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులగణన చేసే వరకు ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని,సమగ్ర కులగణన సాధన యాత్ర సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పాప శివరాములు అధ్యక్షతన జరిగిన సమగ్ర కుల గణన సాధన యాత్ర సభను ప్రారంభించారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి పట్టణంలో రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి, బీసీ రిజర్వేషన్ లు 42 శాతం పెంచుతామని తదితర డిమాండ్ లతో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేసిందని, ఎలాంటి జాప్యం లేకుండా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.జరిగిన సమగ్ర కులగణన సాధన యాత్ర సభను నిర్వహించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



సమగ్ర కొలగణన చేపట్టాలని అనే ప్రధాన డిమాండ్తో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి నుండి కరీంనగర్ వరకు జూలై 14 నుండి 31 తేదీ వరకు 17 రోజులు పది జిల్లాల్లో కొనసాగుతున్న యాత్ర సందర్భంగా మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా కామారెడ్డి నుండి బీసీ సంఘాలు కులగణన యాత్రను ప్రారంభించారన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాదుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కులగణన చేసి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమన్నారు.బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్, చారి, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, రాష్ట్ర, కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనగల శ్యాం కుమార్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, వివిధ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు వేముల వెంకటేష్, సురేందర్, డాక్టర్ మల్లికార్జున్, రాజయ్య యాదవ్, శ్యామల పాల్గొన్నారు.

# మడలేశ్వరస్వామి ఆలయానికి కృషి చేస్తాం..

## రజక సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్..

గోదావరిఖని, జనంసాక్షి :స్థానిక గాంధీనగర్ రజక సంఘం నాయకుడు నడిగట్టు పోశం ఆధ్వర్యంలో శ్రీమదేలేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేష్ హాజర య్యారు.స్వామివారికి మొక్కులు చెల్లించారు.అనంతరం మహేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్‌తో మాట్లాడి గోదావరిఖనిలో మడలేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం కృషి చేస్తానని, తప్పకుండా రజకులకు రావలసిన హక్కుల విషయంలో శాసనసభ్యులుతో చర్చించి ప్రతి ఒక్క రజక బిడ్డకు న్యాయం జరిగే విధంగా..ఫలాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. పట్టణ రజక సంఘం అధ్యక్షులు తిరుపతి, ప్రధాన కార్యదర్శి సతీష్,ఉపాధ్యక్షులు కొండయ్య, మహిళా అధ్యక్షురాలు కొమరవ్వ, జిల్లా నాయకులు సాయిల్, రాజేశం, బస్తీ పెద్దమనుషులు శ్రీనివాసు, శ్రీనివాసు, సాయిలు, రాములు, రాములు, సోమయ్య, రవి, యువ రజక నాయకులు అశోక్, రవికాంత్, జయంత్, సోషల్ మీడియా సెక్రెటరీ సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# సుందిళ్లలో ఉచిత మెడికల్ క్యాంప్..

గోదావరిఖని, జనంసాక్షి :సింగరేణి ఆర్జీ-1 ఏరియా పరిధి ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా జీఎం చింతల శ్రీనివాస్ సూచన మేరకు ప్రతినెల సుందిళ్ల, జనగామ, ముస్త్యాల గ్రామాలలో ఉచిత మెడికల్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నామన్నారు.ఆదివారం సుందిళ్ల గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ చేపట్టారు.సింగరేణి సంస్థ చైర్మేన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఉచిత వైద్య శిభిరాలను నిర్వహించటం జరుగుతుందన్నారు.ప్రజల ఆరోగ్య విషయంలో సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత గ్రామ ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ తెలిపారు.సుందిళ్లలో మెడికల్ క్యాంప్‌కు సుమారు 180 మంది హాజరు కావటం జరిగిందని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ తెలిపారు. సర్పంచ్ దాసరి లక్ష్మి, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మేన్ దాసరి రాయలింగు, వైద్యులు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుమన్, డాక్టర్ మురళికృష్ణ, డాక్టర్ నజ్మాబేగం, మెడికల్ స్టాఫ్ సుబ్రహ్మణ్యం, స్వాతి, బిందు, బిక్షపతి, ఐలయ్య, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా పీరిల పండుగ

రామగిరి, జనంసాక్షి : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆదివారం ఘనంగా పీరిల పండుగ ఉత్సవాలు జరిగాయి. హిందూ-ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా నిలిచే మొహరం పండుగ ఉత్సవాలు రత్నాపూర్ లో ఘనంగా నిర్వహిస్తున్నారు.డప్పులతో పీరిలను పట్టుకొని ఊరిలో ఊరేగించారు. భక్తులు పీరిలకు పూలమాలలు వేసి పూజించారు.ఈ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు.నిర్వాహకులు కెక్కర్ల రాములు, ధర్మల సంజీవ్ కుమార్, లింగాల వినోద్, ధర్మల వీరయ్య, ఉడుత మల్లయ్య,కండే గట్టయ్య, బండి సాయికుమార్, సాగర్ల శ్రీకాంత్, కెక్కర్ల శివకుమార్, కెక్కర్ల నగేష్,



కెక్కర్ల సమ్మయ్య, ఎండీ. ఫజల్, ఎండీ.రహీం,బెజ్జాల సుందర్, ఉడుత అనిల్, కండె సుమంత్, మన్నల రాజు, ముడుసు దీపక్, బెజ్జల ప్రకాష్, రేగల్ల కుమార్, ఉడుత అలిబాబు, కోదారి కుమార్, బేజ్జల రాజేందర్, మన్నాల వెంకటేష్ పాల్గొన్నారు.

# బోధన్ జిల్లా ఆసుపత్రిలో ఉచిత డయాలసిస్ సేవలు

## ప్రారంభించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు హితవు



**బోధన్, జూలై 14 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన ఉచిత డయాలసిస్ సేవల విభాగాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ప్రారంభించారు. డయాలసిస్ విభాగం ద్వారా రోగులకు అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సగటున ఇరవై మంది వరకు డయాసిస్ సేవలు వినియోగించుకోవచ్చని వైద్యులు తెలిపారు. చుట్టుపక్క మండలాల నుండి డయాలసిస్ పేషంట్లు ఇక్కడికి వస్తారని, ఏకకాలంలో ఏడుగురు చొప్పున రోగులకు డయాలసిస్ చేయవచ్చని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ ప్లాంట్, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, ఇతర విభాగాలను కలెక్టర్ సందర్శించి, స్థానికంగా గల సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇన్ పేషంట్లను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. వైద్యుల కొరత ఉన్నట్లయితే కాంట్రాక్టు పద్ధతిలో వైద్యుల నియామకాల కోసం ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. వైద్యులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, తహసీల్దార్ కె.గంగాధర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, ఆర్.ఎం.ఓ డాక్టర్ అబ్దుల్ రహీం తదితరులు ఉన్నారు.

# దళితులకు ఉద్యోగ భద్రత కల్పించాలి ఎడ్ల రాజు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 14 (జనం సాక్షి)** దళితులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ మాల మహానాడు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలం గూడెం గ్రామానికి చెందిన తెడ్డు ప్రశాంత్ గత కొంతకాలంగా తాడ్వాయి మండలంలోని తహసిల్దార్ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. ప్రశాంత్ ను డిప్యూటీ తహసిల్దార్ వెంకటేష్ వేధింపులకు గురిచేయడం వల్ల రామారెడ్డి మండల శివారులో శనివారం ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆత్మహత్యకు బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయకుండా సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని తెలంగాణ మాల మహానాడు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల రాజు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులకు ఉద్యోగ భద్రత కల్పించాలని. అలాగే వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేయడం జరుపుతామని హెచ్చరించారు. మహిళా ఉద్యోగులు కూడా ఉద్యోగంలో ఎన్నో అవమానాలు అనుభవిస్తున్నారని. వారికి కూడా ఉద్యోగ భద్రత కల్పించాలని. దళితుల మీద ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందనడానికి ఇదొక నిదర్శన మన్నారు. కామారెడ్డి జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# సబ్ స్టేషన్ అప్ గ్రేడ్ కొరకు ఉప ముఖ్యమంత్రి ని కలిసిన ప్రభుత్వ విప్



**రుద్రంగి జూలై 14 జనం సాక్షి**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని 33/11 కే .వి సబ్ స్టేషన్ ను 132/33 కే .వి సబ్ స్టేషన్ గా అప్ గ్రేడ్ చేయవలసిందిగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను ఆదివారం జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కలవడం జరిగింది..లో వోల్టేజ్ ,ఓవర్ లోడ్ కారణంగా రైతులు ,ప్రజల లకు ఇబ్బందులు తలెత్తకుండా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయవలసిందిగా కోరారు .దీనికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అప్ గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు.

# వస్త్ర పరిశ్రమకు తోడ్పాటునందిస్తా

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



**జూలై 14 ( జనం సాక్షి)**సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సం జయ్ కుమార్ ను సిరిసిల్ల వస్త్రోత్పత్తి సంఘం నాయకులతోపాటు ఆసాముల సమన్వయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కలిసి వినతి పత్రం అందించి విన్నవించారు. సిరిసిల్లలోని బిజెపి జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వస్త్ర రంగ పరిశ్రమ నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని తమ నివాసంలో కలిసి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంపై వివరించగా సానుకూలంగా స్పందించిన మంత్రి సిరిసిల్లలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి వస్త్ర నాయకులు, ఆసాముల సంఘ నాయకులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పాలిస్టర్ వస్త్రోత్పత్తి అధ్యక్ష కార్యదర్శులు ఆడెపు భాస్కర్, దూడం రమేష్, అంకారపురవి, దూస రమేష్, కాటన్ వస్త్రోత్పత్తి అధ్యక్ష కార్యదర్శులు తాటిపాముల దామోదర్ కట్టెకోల లక్ష్మీనారాయణ, గౌడ రాజు, కోడం అశోక్, ఆసాముల సమన్వయ కమిటీ నుండి సిరిసిల్ల రవీందర్, కోడం సుభాష్, దూస అశోక్, కమలాకర్, సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎల్ల బాల్ రెడ్డి నిబుర్ర రాములు గౌడ్లను పరామర్శించారు

**ముస్తాబాద్ జులై 14 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రానికి వచ్చిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అలాగే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గారిని ఇంటికి వెళ్లి పరామర్శించారు యోగక్షేమాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఇంటికి వెళ్లి పరామర్శించారు, ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేత కార్మికులకు ఉపాధి కల్పించాలి

## పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్




**సిరిసిల్ల టౌన్ జూలై 14 ( జనం సాక్షి)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శలు మానుకొని టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఎండ గట్టడం కాకుండా కేంద్ర సహాయాన్ని తీసుకుని ఇక్కడి నేత కార్మికుల ఉపాధికి కృషి చేయాలని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ కోరారు. సిరిసిల్లలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ జులై 15 సోమవారం రోజున సిఐటియు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసే సమావేశానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ పై చర్చించడం జరుగుతుందన్నారు సిఐటియు పవర్ లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నేతన్నల పోరు యాత్ర ప్రకటించడం జరిగిందని, ప్రభుత్వం చర్చలకు పిలిచి యారన్ సబ్సిడీ, నేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడంతో నేతన్న పోరు యాత్రను వాయిదా వేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్మికులకు సబ్సిడీ అందించి చేతులు దులుపుకుందని, ఉపాధి కల్పించలేకపోయిందని వెంటనే రాష్ట్రప్రభుత్వం ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శలు మానుకొని కేంద్ర సహాయాన్ని తీసుకుని ప్రధానితో చర్చించి ఇక్కడి నేత కార్మికులకు ఉపాధి కల్పించేలా చూడాలని కోరారు. ఇక్కడి పరిస్థితులు తీవ్రంగా ఉన్నందున యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి నేత కార్మికులకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కోడం రమణ, నక్క దేవదాస్, బెజగం సురేష్, గడ్డం రాజశేఖర్, బింగి సంపత్, సతీష్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బోనాల పండుగ



**సిరిసిల్ల టౌన్ జూలై 14 (జనం సాక్షి)** సిరిసిల్లలోని వెంకంపేట 36వ వార్డులో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు తీశారు. సిరిసిల్లలోని 36వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు ఆధ్వర్యంలో ఆషాఢమాసం సందర్భంగా పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పోచమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండి వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బొప్ప దేవయ్య, బైరి ప్రభాకర్, శీలం రాజు,, బండారి శ్యాంసుందర్, రాజమల్లు, అగ్గి రాములు, వెంకటేశ్వర్లు, గోక సురేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ఉత్సవంగా జలాభిషేకాలు, బోనాలు

**సిరిసిల్ల టౌన్ జూలై 14 ( జనం సాక్షి)** వర్షాలుకురిసి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పెద్ద ఎత్తున గ్రామ దేవతలకు బోనాలు, జలాభిషేకాలు చేయడం జరిగిందని స్థానిక పదవ వార్డు కౌన్సిలర్ బొల్గం నాగరాజు తెలిపారు. ఆదివారం రోజున సిరిసిల్లలోని ముష్టిపల్లిలో కౌన్సిలర్ బొల్గం నాగరాజు ఆధ్వర్యంలో పోచమ్మ తల్లితో పాటు గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించి ఘనంగా బోనాలు తీశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ముష్టిపల్లి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ గ్రామంలో కుల సంఘాల ఆధ్వర్యంలో బైండ్ల వారితోను, డప్పు చప్పుల్లమధ్య శివసత్తులతోనూ ఆటపాటలతో నృత్యాలు చేసుకుంటూ గ్రామ ప్రజలు యువతీ యువకులు పెద్ద ఎత్తున ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు జలాభిషేకం, బోనాలు తీయడం జరిగిందని తెలిపారు.



## ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం లోని కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కందుల శివ గోవిందమ్మ కి 2,50,000 ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు. ఆమె నిమ్స్ ఆసుపత్రి లో కిడ్నీ సమస్య కి సంబంధించి అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు ఆదివారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏజిపిని సన్మానించిన నాయకులు

**బోధన్, జులై 14 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి ఆదివారం బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్ ఉద్దీన్ బోధవ్ ఏజీపీగా నియమితులైన సందర్భంగా వారి నివాసంకు వెళ్లి శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్ పట్టణ ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్ (చిన్న) మయూర్ వైద్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఉచిత రక్త నమూనా పరీక్షలు

### గంగా హాస్పిటల్ అమృత రామ్ రెడ్డి అధ్వర్యంలో శిబిరం




**ఆర్మూర్, జూలై 14 ( జనం సాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టులకు ఉచిత రక్త పరీక్షలకు అపూర్వ స్పందన లభించింది.ఆదివారం పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా సమీపంలో గల గంగా హాస్పిటల్ అమృత రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత రక్త నమూనా సేకరణ శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. సుమారు 40 మందికి పైగా జర్నలిస్టులు రక్త నమూనా పరీక్షలను వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆర్మూర్, నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూజర్నలిస్టుల సంక్షేమానికి తోడుగా ఆర్మూర్ ప్రాంత వైద్యులు ముందుకు రావడం హర్షనీయమని అన్నారు.గంగ హాస్పిటల్ యాజమాన్య సేవలను అభినందించారు. ఇలాంటి శిబిరాలతో డాక్టర్లకు, జర్నలిస్టులకు మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని వారన్నారు.రక్త నమునా పరీక్ష ఫలితాల తర్వాత సంబంధిత డాక్టర్లతో మరో శిబిరం ఏర్పాటు చేస్తామని హాస్పిటల్ యాజమాన్యం వెల్లడించారు.ఇట్టి సదా అవకాశాన్ని ఆర్మూర్ ప్రాంత జర్నలిస్టులందరూ సద్వినియోగం చేసుకున్నారు.

## మండల కేంద్రానికి చెందిన మహిళగా గుర్తింపు



**ముత్తారం(జనంసాక్షి)** గత వారం రోజుల క్రితముత్తారం మండలం కాసర్ల గడ్డ నుండి పారుపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుర్రాల వాగు వద్ద దుంద్రు రవికుమార్ అనే రైతుకు చెందిన వ్యవసాయ బావిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే.ఈ మేరకు ఆ మృతదేహం కాసర్లగడ్డకు చెందిన పెరుక రాజేశ్వరీ (60)గా గుర్తించి నట్లు మంథని సిఐ వెంకటేశ్వర్లు, ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. కుటుంబ సభ్యులు రాజేశ్వరీ కనిపించడం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బావిలో పడ్డ గుర్తు తెలియని మృతదేహం రాజేశ్వరీగా వారు గుర్తించారు. మహిళ మృతిపై పూర్తి స్థాయిలో విచారణ కొనసాగుతుంది.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్



**చందుర్తి(జనం సాక్షి):** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను ఆదివారం జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కలిశారు. మండలంలోని జోగపూర్ గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద గల స్టేషన్ ను 132/33 సబ్ స్టేషన్ గా అప్ గ్రేడ్ చేయాలని లో వోల్టేజ్ ,ఓవర్ లోడ్ కారణంగా రైతులు ,ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేయవలసిందిగా కోరారు.దీనికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా అప్ గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# భూపెల్లి జ్యోతి కి భారతీయ నారి శక్తి అవార్డు ప్రధానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలోని కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దాసరి పల్లెకు చెందిన భూపల్లి జ్యోతి కి భారతీయ నారి శక్తి అవార్డు ప్రధానం చేశారు. వివిధ రంగాలలో సేవలందిస్తున్న సామాజిక సేవకులకు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో, శని వారం రాత్రి హైదరాబాద్ కింగ్ కోటి, తిలక్ రోడ్ బొంగుల కుంట లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో గౌరవ డాక్టరేట్ అవార్డుతోపాటు జాతీయస్థాయి అవార్డులను అందించడం జరిగింది. దీనిలో భాగంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం, దాసరి పల్లి గ్రామణికి చెందిన సామాజిక సేవకురాలు, మహిళల స్వయం ఉపాధిరంగంలో చేయూతనందిస్తున్న భూ పెల్లి జ్యోతి కి భారతీయ నారిశక్తి అవార్డును, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండర్ అండ్ చైర్మన్, డాక్టర్ లయన్ ఆకుల రమేష్, సంస్థ ముఖ్య సలహాదారులు గూడూరు చెన్నారెడ్డి, తెలంగాణ ప్రజా సంఘాల అధ్యక్షులు పెంట భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి డా, సునిత, డా, నారాయణ నాయక్, రామదేవి, బాసని శ్రీనివాస్, గణేష్ స్వామి, భూమనాధం,రాగిశేటి రమేష్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ.. జాతీయ స్థాయికి ఎంపిక




**మంథని, (జనంసాక్షి ) :** కరీంనగర్ లోని ఇందిరా గార్డెన్ లో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు, జాతీయ స్థాయి ఎంపికలు జరిగినవి. ఈ ఈ పోటీల్లో శిక్షకులు రాష్ట్ర కాయ్ రిఫ్రి కమిషన్ కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మంథని కి చెందిన జపాన్ సిటోరియో కరాటే అకాడమీ విద్యార్థులు సబ్ జూనియర్స్ క్యాడేట్, జూనియర్ సీనియర్ కథ, కుమితి విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు, వెండి పథకాలు సాధించారు. బంగారు పథకాలు సాధించిన వారు మెట్టు హాసిని బండారి మణికంఠ వెండి పతకాలు సాధించిన వారు ఎండి తైబా బెజ్జంకి అక్షయ కీర్తన్ ఎండి ఈక్రా పథకాలు సాధించారు. జాతీయ స్థాయికి ఎంపిక రాష్ట్రస్థాయిలో బంగారు పథకాలు సాధించి ప్రథమ స్థానం కైవసం చేసుకుని జాతీయస్థాయికి ఎంపికైనారు. జాతీయ స్థాయికి ఎన్నికైన విద్యార్థులు 64 కేజీలు 17 సంవత్సరాలు కుమితి విభాగంలో మెట్టు హాసిని 30 కేజీలు 11 సంవత్సరాలు కుమితి విభాగంలో బండారి మణికంఠలు ఆగస్టు16, 17,18 తేదీలలో హర్యానాలో జరగబోయే జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులను కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా కుమితి హెడ్ కోచ్ జయదేవ్ శర్మ కాయ్ రాష్ట్ర అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి నరేందర్ కోశాధికారి సాయికుమార్ జపాన్ సితోరియు కరాటే జాతీయ ఉపాధ్యక్షుడు కాయ్ రిఫరీ కమిషన్ చైర్మన్ పి పాపయ్య రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షుడు గుంటుపల్లి సమ్మయ్య ఇన్స్ట్రక్టర్స్ నాగేల్లి రాకేష్ జడగల శివానిలు అభినందించారు.

## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్




**చందుర్తి(జనం సాక్షి):** క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని మూడపల్లి గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో చందుర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. భవిష్యత్ లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో స్పోర్ట్ అథారిటీ ద్వారా మండలంలో మిని స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మూడపల్లి మాజీ సర్పంచ్ చిలుక అంజి బాబు, బిజెపి నాయకులు మార్త సత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలి

### ముత్తారం మండల ప్రత్యేక అధికారి రవీందం



**ముత్తారం జనంసాక్షి/**గ్రామంలోని ఉన్న ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యవంతులు ఉంటారని మండల ప్రత్యేక అధికారి ఆర్ రవీందర్ తెలిపారు. ఆదివారం రోజున మండలంలోని పొతారం, లక్కారం,సర్వారం, దర్యాపూర్ గ్రామాలను సందర్శించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే గ్రామంలో జ్వరాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉన్నాయని ప్రజలు రోగాల బారి పడకుండ ఉండేందుకు చర్యల్లో బాగంగా గ్రామాలలో వాడ వాడ తిరుగుతూ నాళాలు డ్రైనేజ్ వాటర్ పరిసరాల పరిశుభ్రత నీటి నిల్వలు దానిలో పెరుగుతున్న లార్వా వాటి గురించి అందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కువ రోజులు నీటిని నిల్వ చేసుకోవద్దని నీటిలో దోమ గుడ్లు పెడతాయని దీని ద్వారా వందల లార్వా తయారై దోమలుగా అభివృద్ధి చెంది కుట్టడం ద్వారా మలేరియా డెంగ్యూ అనేది వ్యాధిలు వస్తాయని అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో పారిశుభ్రతను పాటించాలని దీని ద్వారా దోమలు అభివృద్ధి చెందకుండా ఉంటాయని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపివో వేణు మాధవ్, గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారులు గ్రామ కార్యదర్శులు, ఆశ వర్కర్లు , అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# మద్దిర్యాల గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం

## రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



**రామగుండం, జనంసాక్షి :** సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామానికి చెందిన యువకుడు కందుల సాగర్.తన తండ్రి మరణానంతరం వారి పేరుమీద కందుల రాజన్న పటేల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలని చేపడు తున్నాం. ఇందులో భగంగా అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు చేపట్టడం జరిగింది .కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి హాజరై మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమాజానికి సేవ చెయాలనే ఉద్దేశ్యంతో తమ్ముడు కందుల సాగర్ వారి తండ్రి గారి పేరు మీద కందుల రాజన్న పటేల్ పేరుతో ట్రస్ట్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.తండ్రి మరణాన ంతరం వారి పేరు మీద పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు.వృత్తి రిత్యా వేరే ప్రాంత ంలో స్థిరపడ్డా, సోంత ఊరికి సేవ చెయ్యాలనే ఉద్దేశ్యంతో మద్దిర్యాల గ్రామంలో కందుల రాజన్న పటేల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలని గ్రామ ంలో గతంలో చేపట్టడం జరిగిం దన్నారు.. అదే ఉద్దేశ్యంతో పర్యావరణ హితం కోసం మేము సైతం అంటూ ఈరోజు వారి ట్రస్ట్ ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మద్దిర్యాల గ్రామం నుండి ఇస్సంపేట వెల్లే దారికి ఇరువైపులా మొక్కలు నాటడం జరిగిందన్నారు.యువత ప్రతీ ఒక్కరు కందుల సాగర్ ని స్పూర్తిగా తీసుకోని ముందుకెల్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.భవిష్యత్తులో వారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సంధర్భంగా సాగర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కందుల రవిందర్, సందెల మల్లయ్య,ముక్కెర మల్లయ్య,భూపల్లి రాజేశం,ముక్కెర రాములు, ముక్కెర గంగయ్య,బరుపటి నారాయణ,బోడకుంటి సుభాష్, రాణాప్రతాప్, అభిషేక్, విధ్యాసాగర్, అమర్, మొటపలుకుల సురేష్, లగిసెట్టి సాగర్, కిషన్, తిరుపతి, లత, వందన, మాధవి తదితరులు పాల్గోన్నారు.

# ఏఐటీయూసీ ముఖ్యకార్యకర్తల సమావేశం




**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.గ్రామ పంచాయతీ నుంచి రామగుండం కార్పొరేషన్ గా మార్పు చెందినందున అభివృద్ధి విషయంలో ప్రజలు, కార్మికుల సహకారం ఉండాల్సిన అవసరం ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి పేర్కొన్నారు.జనాభా పెరిగినందున, దానికి తగ్గట్టుగా కరీంనగర్ కార్పొరేషన్ కు దీటుగా రోడ్ల వెడల్పు తదితర అభివృద్ధి పనులు చేపట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో సింగరేణి యాజమాన్యం శివాజీ నగర్, లక్ష్మి నగర్ లలో ఉన్న క్వార్టర్ లను తొలగించడం జరుగుతుందని, ఇట్టి విషయం లో గుర్తింపు సంఘాన్ని బద్నాం చేస్తూ కొందరు అర్థ రహితంగా విమర్శలు చేయడం సరికాదని వారు అన్నారు. గోదావరిఖని పట్టణం జనాభా అవసరాలకు తగిన విధంగా అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందని, అందుకోసం కష్ట నష్టాలు ఉంటాయని, కొన్ని ఇబ్బందులు తప్పవని వారు అన్నారు. కొంతమంది స్వార్థం కోసం పట్టణ అభివృద్ధి ని అడ్డుకోవడం, కోర్టుకు వెళ్ళడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. రోడ్డు వెడల్పు లో క్వార్టర్స్ కోల్పోతున్న కార్మికులకు, ఉద్యోగులకు సెక్టార్ వన్ లో క్వార్టర్స్ అలాట్ చేయాలని ఏఐటియుసి యాజమాన్యంకు చెప్పడం జరిగిందని, శనివారం నాడు తిరిగి కొందరికి కరెంట్ ఇప్పించడం జరిగిందని వారు తెలిపారు. పదవి విరమణ చేసిన వారు, సింగరేణేతరులు క్వార్టర్ లను ఖాళీ చేసి పట్టణ అభివృద్ధి కి సహకరించాలని వారు కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ కు దీటుగా రామగుండం కార్పొరేషన్ ను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అందుకోసం ఇక్కడి ప్రజలు, కార్మికులు సహకారం అందించాలని వారు తెలిపారు. పట్టణ అభివృద్ధి విషయంలో ఇక నుంచి గుర్తింపు సంఘం తో యాజమాన్యం సంప్రదించి సమన్వయం చేసుకొని ముందుకు వెళుతె బాగుంటుందని వారు సూచించారు. శివాజీ నగర్, లక్ష్మి నగర్ లలో ఉన్న క్వార్టర్ లలో ఉన్న కార్మికులకు సెక్టార్ వన్ లో క్వార్టర్స్ కెటాయించెవరకు కరెంట్, నీటి కనెక్షన్ తొలగించవద్దని వారు సింగరేణి యాజమాన్యం ను కోరారు. ఏఐటియుసి కార్మికుల పక్షాన ఉండి వారి సంక్షేమం కోసం పాటు పడుతుందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ తో పాటు నాయకులు మిట్ట శంకర్, మానాల శ్రీనివాస్, చెప్యాల భాస్కర్, దాసరి అనిల్, పెరుమాళ్ళ రమేష్ గౌడ్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, వొన్నాల లక్ష్మి నారాయణ, పోతుగంటి వెంకటేష్, బోడకుంట కనకయ్య తో పాటు ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో ఏఐటీయుసి నాయకులు రంగు శ్రీనివాస్, మిట్ట శంకర్, మానాల శ్రీనివాస్, చెప్యాల భాస్కర్, దాసరి అనిల్, పెరుమాళ్ళ రమేష్‌గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, వొన్నాల లక్ష్మి నారాయణ, బోడకుంట కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రియాజ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సజ్జద్ మహమ్మద్



**జమ్మికుంట ,జులై 14 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ శాఖ అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ రియాజ్ ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి అతనిని శాలు వాతో సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజ్జద్ మహమ్మద్.

# పెరుకపల్లెలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సైదాపూర్( జనం సాక్షి )జూలై 14:-** మండలం పెరుకపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 10వ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై ఆదివారం కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియాను వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లా సంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు మల్లినాథ్ శాస్త్రి, నరస య్య, సత్యనారాయణ,లక్ష్మణ్,సుధాకర్,పూర్వ విద్యార్థులు ముత్యాల మల్లేష్ యాదవ్, రాజశేఖర్, రాజు,కిరణ్ కుమార్,సంతోష్,రమేష్,సతీష్, సుమన్,బాలకృష్ణ, సంజీవ్, శివ,శ్రీనివాస్, కల్ప నా, మమత,హరిత,రజిత,మౌనిక, అనుష,జీవిత,భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి జన్మదిన శుభాకాంక్షలు

**నాగర్ కర్నూల్ ( జనం సాక్షి )జూలై 14**ఎంపీ మల్లు రవి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన:-జాతీయ కాంగ్రెస్ KKC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మ లపల్లి రవి నాయుడు **చిన్న తా ంద్రపాడు మాజీ ఉపసర్పంచ్ మ హేష్ నాయుడు** అమరాయి లక్ష్మ న్నఈరోజు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లోలినాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి జన్మదిన సంద ర్భంగా జాతీయ కాంగ్రెస్ KKC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మలపల్లి రవి నాయుడు చిన్న తాంద్రపాడు మాజీ ఉప ఉప సర్పంచ్ మహేష్ నాయుడు అమరవాయి లక్ష్మన్న గారు ఎంపీ గారి నివాసం నందు ఎంపీ మల్లు రవి గారికి పూలే బొకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు




# ఎన్.సీ.ఈ.ఆర్.టీ కామన్ ఎంట్రన్స్ లో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన జగిత్యాల విద్యార్థి

**జగిత్యాల బ్యూరో , జులై 14,(జనం సాక్షి):** నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ వారు నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలో భాగంగా ఆర్ఐఈ పరీక్షలో ఓపెన్ కేటగిరీలో తెలంగాణ రాష్ట్ర స్థాయి స్టేట్ సెకండ్ ర్యాంకు, ఓబీసీ కేటగిరీలో తెలంగాణలో ప్రథమ స్థానం సాధించాడు. జగిత్యాల పట్టణం లో శ్రీరామ్ నగర్ కు చెందిన బడే మనోజ్, జగిత్యాల జ్యోతి హై స్కూల్ లో పదవ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తిచేసి అనంతరం బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సంపాదించాడు. ట్రిపుల్ ఐటీ లో ఎంపీసీ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మనోజ్ తదుపరి ఇంజనీరింగ్ వైపు వెళ్లడానికి ఆసక్తి లేకపోవడంతో, విద్యా బోధన పై ఉన్న ఆసక్తితో ఎన్.సి.ఈ.ఆర్.టి వారి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆర్.ఐ.ఈ (రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్) వారు జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షకు దరఖాస్తు చేసుకుని మన రీజనల్ (కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, పాండిచ్చేరి, లక్ష ద్వీప్) లో మైసూర్ లో నిర్వహించే పోటీ పరీక్షకు హాజరయ్యి తెలంగాణ రాష్ట్రం లోని ఏడు సీట్లకు గాను ఓపెన్ కేటగిరీ లో రాష్ట్రస్థాయిలో రెండవ, ఓ బి సీ కేటగిరిలో మొదటి ర్యాంకు సాధించాడు.



# పేకాట శిబిరంపై దాడి ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు

**రాయికల్ ప్రతినిధిజులై 14,జనం సాక్షి** జూలై 1414-7-2024 సాయంత్రం రాయికల్ ఎస్సై టీ.అశోక్ సిబ్బంది తో యుక్తంగా విశ్వసనీయ సమాచారం మేరకు సింగారావుపేట గ్రామ శివారులో ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా, పేకాట శిబిరం పై రైడ్ చేయగా అందులో నుండి ముగ్గురు వ్యక్తులు పారిపోగా నలుగురిని పట్టుకొని, వారి వద్ద నుండి 3810/- నగదు సీజ్ చేసి, మొత్తం ఏడుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి. అశోక్ తెలిపారు.